www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 251 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30,ఆదివారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 251 | Rangareddy | Editor : Yela.Purushotham | 30,Sunday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గ్రామ పంచాయతి ఎన్నికల మెటీరియల్ స్వీకరణ

రిటర్నింగ్ అధికారులు మెటీరియల్ స్వీకరణ పూర్తి




వలిగొండ, నవంబర్ 29:( నగర నిజం)గ్రామ పంచాయతి ఎన్నికలు 2025 రెండో ఆర్డినెన్స్ అమలులో భాగంగా, వలిగొండ మండల పరిధిలోని గ్రామాల కోసం ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది. స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారుల బృందం వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి హాజరై మెటీరియల్‌ను చెక్ చేసి, స్వీకరించిన అనంతరం తమ తమ గ్రామ పంచాయతీలకు తరలించారు.ఈ కార్యక్రమానికి డి.ఆర్.డి.ఓ శ్రీ నాగిరెడ్డి గారు అబ్జర్వింగ్ అధికారి హోదాలో పర్యవేక్షణ నిర్వహించగా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ. జలేందర్ రెడ్డి గారు, వలిగొండ పోలీసు స్టేషన్ ఎస్.ఐ యుగంధర్ గారు, సూపరింటెండెంట్ ఎం.డి. నిరంజన్ గారు, ఎంపీవో సయ్యద అర్జుమన్ బాను గారు, సీనియర్ సహాయకుడు రాధా కుమార్ గారు, జూనియర్ సహాయకుడు ఎం.డి. సమీఉద్దిన్ గారు, గ్రామ పంచాయతి కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలేందర్ రెడ్డి గారు పేర్కొన్నది ఏమనగాఎన్నికల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, అత్యంత జాగ్రత్తతో నిర్వహించాల్సిందిగా అన్ని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్మలంగా, ప్రశాంతంగా సాగేందుకు ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా సూచించారు.

## కోడూరు సర్పంచ్ నామినేషన్ కార్యక్రమంకు హాజరైన డిసిసి అధ్యక్షుడు



నవంబర్ 29,మహబూబ్ నగర్ (నగరనిజం ప్రతినిధి)కోడూరు గ్రామపంచాయతీ స్థానిక సంస్థల లో భాగంగా కోడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కోడూరు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా శ్రీమతి ఉమాదేవి రవీందర్ ముదిరాజ్ శనివారం డ్వాక్రా భవనం నందు మహబూబ్ నగర్ జిల్లా డిసీసీ ప్రెసిడెంట్ సంజీవ్ ముదిరాజ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి,బెక్కిరి మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఈట.ఉమాదేవి రవీందర్ ముదిరాజ్ గారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామస్వామి,గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు,మన్యంకొండ డైరెక్టర్ ఆంజనేయులు, ఈ.రవి, వెంకట్రాములు, పురుషోత్తం,విజయ్,రమేష్,అర్జున్,శేఖర్,శివ,మండల యాదవ అధ్యక్షులు.కృష్ణ యాదవ్,మండల యూత్ అధ్యక్షుడు ప్రసాద్ ముదిరాజ్,గ్రామ యూత్ అధ్యక్షులు చంద్రబాబు,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు,మహిళా శ్రేణులు అభిమానులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా భారతి నిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

• విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29:::తాండూర్: సేవా భారతి నిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాండూరు తులసి గార్డెన్‌లో పదో తరగతి విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిగ్మా ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బండ రవిపాల్ రెడ్డి విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు, సమయపాలన, క్రమశిక్షణ ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే రెగ్యులర్ గా పేపర్ ని చదవాలని, యువకులు చెడు వ్యసనాలు, డ్రగ్స్, బెట్టింగు లాంటి వాటికి బానిసలు కాకుండా దూరంగా ఉండాలన్నారు.పరీక్షల సమయంలో ఎన్ని సార్లు చదివిన ఒకసారి రాయాలని దాని వల్ల గుర్తుంటుందని రోజు వల్లే వెయ్యాలని పేర్కొన్నారు.సింగ్రి అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసరావు మోటివేషన్ చేస్తూ విజయం సాధించడానికి ధైర్యం, పట్టుదల, నిరంతర సాధన అవసరమని వివరించారు.భవిష్యత్తులో నీట్, ఐఐటి లాంటి పరీక్షలకు ఇప్పటి నుండే ప్రిపేర్ కావాలని దానికి మా వంతు సాయం అందిస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన నిష్టా ఫౌండేషన్ సేవా భారతి ప్రతినిధులని అభినందించారు .ఈ కార్యక్రమంలో తాండూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కె. విజయ లక్ష్మి,బాలకృష్ణ, గాజుల బసవరాజ్ అనురాధ, రమేష్, వెంకట్, వెంకటేష్, వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , సుబ్బా రావు, ప్రభు శంకర్ ఉపాధ్యాయులు స్టూడెంట్స్ పాల్గొన్నారు.తాండూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 600 మంది పైగా విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై ఆసక్తిగా వినిపించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, భవిష్యత్ లక్ష్యాలు నిర్ధేశించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## మిట్టబాస్పల్లి సర్పంచ్ అభ్యర్థిగా మాల వెంకటమ్మ నామినేషన్



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29:::వికారాబాద్ జిల్లా తాండూర్ మండల పరిధిలోని మిట్టబాస్పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాల వెంకటమ్మ భర్త మాల మల్లప్ప శనివారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు అధికంగా హాజరైనారు. రిజర్వేషన్ ఎస్సి మహిళకు రావడంతో.. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామానికి చెందిన 8 మంది వార్డు మెంబెర్స్ గా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ గా తనను గెలిపించాలని.. ప్రజలకు ఏళ్ళవేళలా అందుబాటులో ఉండి. . మిట్ట బాస్పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చివరి రోజు నామినేషన్ల సందడి

• గౌతపూర్, బెల్కటూరు క్లస్టర్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్




నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు తొలి విడత నామినేషన్ శనివారం ముగిసింది.అభ్యర్థులందరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అధికారులకు సూచించారు. క్లస్టర్ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు పోటి చేసే అభ్యర్దులు ఉత్సాహంగా తాండూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో నామినేషన్ పత్రాలు అందజేశారు. తాండూర్ మండలం గౌతాపూర్, బెల్కటూర్ క్లస్టర్ కేంద్రాలను సబ్ కలెక్టర్ పరిశీలించారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ రాజ్



రాయికల్ నవంబర్ 29 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కడ కుంట్ల అభయ రాజ్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో జరుగుతున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తక్కువ ఖర్చుతో, ఖర్చులేని బోధనోపకరణాలను రూపొందించి ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ బహుమతి సాధించారు. డి ఈ ఓ రాము చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రాయికల్ ఎంఈఓ రాఘవులు అభినందించారు.

నగరనిజం



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన డివై నర్సింలు..



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29:పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డివై నర్సింలు శనివారం రోజు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీని వీడిన డివై నర్సింలుకు గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చనందుకు గ్రామాల్లో ప్రజలు నిలదీస్తున్నారని వారికి ఏం చెప్పాలో తెలియక పార్టీని వీడుతున్నట్లు డివై నర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, నరేష్ రెడ్డి, షిబ్లీ, రంగయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు



**రాయికల్ నవంబర్ 29 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో మొక్కజొన్న ,పసుపు, పల్లి ,పంటలను శనివారం పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సందర్శించారు. శాస్త్రవేత్తలు స్పందన ,స్వాతి , శ్రీ లక్ష్మి లు పంటలలో నెలకొన్న పలు తెగుళ్లను గుర్తించి రైతులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్, కొల్లూరు నరసయ్య, భూమయ్య, నరేష్ లు పాల్గొన్నారు.**

# దొడగుంటపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలిపించండి

### గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం సేవకుడిగా పని చేస్తాను
### విద్య ,వైద్య రంగాలలో గ్రామానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తా
### నామినేషన్ దాఖలు చేసిన కొమ్ము చెన్నకేశవులు మాదిగ



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 29 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకుంటే కుల మత వర్గ విభేదాలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పని చేస్తానని దొడగుంటపల్లి గ్రామ పంచాయతీ అభ్యర్థి కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. శనివారం నాడు గ్రామ దళిత నాయకులు కలిసి గ్రామ ప్రజల చేత పిలుపు మేరకే ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేశారు.అనంతరం కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ. గ్రామంలో చాలా అభివృద్ధి పనులు ఉన్నాయని స్థానిక ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాల నాయకులు, యువత మరియు జిల్లా లోని దళిత నాయకుల సహాయంతో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించమని రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖల ద్వారా గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిధులతో పాటు కేంద్ర రాష్ట్ర నిధులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము దేవరాజు మాదిగ, కొమ్ము రాములు మాదిగ, వెంకట్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా తనిఖీలలో 11 లక్షల 50 వేలు నగదు స్వాధీనం

- **ఎన్నికల సమయంలో 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే సీజ్**
- **జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్.**



వనపర్తి: నగర నిజం నవంబర్ 29 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా తీసుకెళ్తున్న 11,50,000/- నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారని ఎస్పీ తెలిపారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని ప్రజాస్వామ్యాన్ని డబ్బుతో ప్రభావితం చేసే ఏ ప్రయత్నాన్నీ సహించమని ఎన్నికల సమయంలో ఎవరూ 50,000 కంటే ఎక్కువ నగదును తమతో తీసుకెళ్లరాదని అంతకంటే ఎక్కువ నగదు మోహిస్తే దాని మూలం, గమ్యం స్పష్టమైన ఆధారాలతో నిరూపించాలని. లేదంటే ఆ మొత్తాన్ని తక్షణమే స్వాధీనం చేసి, ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడతామని జిల్లా అంతటా కఠిన తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో, అవసరం లేకుండా భారీ నగదు మోయడం పూర్తిగా నిషేధితం. అనుమానాస్పద నగదు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయడానికి చేసిన ప్రయత్నంగా పరిగణిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలకు, ఓటర్లు ఎన్నికల సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా డబ్బు పంపిణీ, రవాణా, ప్రలోభాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ సమాచారాన్ని గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటాం. శాంతియుత పారదర్శక ఎన్నికలకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఎస్పీ అన్నారు.



# చేగూర్ గ్రామ సర్పంచ్ నామినేషన్ వేసిన మంకల శ్రీశైలం.పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్









షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ యువకుడు మంకల శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు , ఈ కార్యక్రమం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురురాజ రావు, సింగిల్ విండో డైరెక్టర్ మర్రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్ , ఎంపీ రాజు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శివశంకర్, సతీష్ పటేల్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు గుణుగుర్తి రాజశేఖర్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి , ఉపాధ్యక్షుడు మంగలి మహేష్ , తాజా వార్డు సభ్యులు ఎంపీ భాస్కర్ , పబ్బే శ్రీశైలం , పబ్బే రవితేజ , కావాలి భీమయ్య , సీనియర్ నాయకులు ఏల్లికట్టే కృష్ణయ్య , పబ్బే నరేందర్ , ధరూర్ రమేష్ , మహ్మద్ కాలేదు , మాన్క రవి , సోలిపేట శ్రీనివాస్ , పబ్బే సుధాకర్ , మీసాల శ్రీను , ఎల్లికట్టె శ్రీను , మన్క సురేష్ , బుగ్గేష్ , లటు, విజయ్ , అశోక్ , దొర కృష్ణ , పబ్బే మధు, ఎర్రోళ్ల ప్రవీణ్, పబ్బె నరేందర్ , నర్సింగ్ రావు , గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు..



# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- **బండోని గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పసుల బుచ్చయ్య**





షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగరనిజం గ్రామ సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని పసుల బుచ్చయ్య అన్నారు. నందిగామ మండలంలోని బండోని గూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పసుల బుచ్చయ్య ,గ్రామస్తులతో కలిసి నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల బుచ్చయ్య మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పేదవారి కలను నేరవేర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి నామినేషన్ వేస్తున్నట్టు ఆయన తెలిపారు.వారి వెంట మాజీ ఎంపిటిసి జెట్ట శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు పసుల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదయ్య, జాలగూడం ఆంజనేయులు, పర్వతయ్య, టీచర్ పాండు, జే రాజు, పాండు, మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# నవల్గా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాల శారదా దేవి నామినేషన్



**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాల శారదా దేవి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు అధికంగా హాజరైనారు. రిజర్వేషన్ ఎస్సి మహిళకు రావడంతో.. సర్పంచ్ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ గా తనను గెలిపించాలని.. ప్రజలకు ఏళ్ళవేళలా అందుబాటులో ఉండి. . నవల్గా గ్రామ పంచాయతీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు,మాల మహేష్,నీరటి రామలింగం, మాల పాపయ్య, మాల పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.**

# తాండూరులో వచ్చే నెల 4న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అయ్యప్ప స్వామి మహా పడిపూజ





నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29:::శబరిమల యాత్ర దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, భక్తులకు శుభవార్త. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ 4వ తేదీన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో ఈ దివ్యమైన పడిపూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ మహా పడిపూజను నిర్వహిస్తున్నారు.తాండూరు లోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం లో వచ్చే నెల 4 న సాయంత్రం 6:05 గంటలకు పడి పూజ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ మహా పడిపూజలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, పద్దెనిమిది మెట్లకు పూజలు, దివ్య నామ సంకీర్తనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పవిత్రమైన కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో ఈ పడిపూజలో పాల్గొని, ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. పడిపూజానంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని రోహిత్ రెడ్డి వెల్లడించారు.

# రంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కల్వకోల్ శిరీష శేఖర్ గౌడ్, నామినేషన్



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం నందిగామ మండలంలోని రంగాపూర్ గ్రామంలో బూత్ లో రంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కల్వకోల్ శిరీష శేఖర్ గౌడ్, నామినేషన్ వేశారు. ఆయన వెంబడి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

# చేగూర్ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన బంటారం మల్లేష్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ సర్పంచ్ పదవి కోసం గులాబీ పార్టీ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ సాదాసీదాగా నామినేషన్ వేశారు. సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ 10 మంది వార్డు సభ్యులతోపాటు గులాబీ నేతలతో పాటు ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, చేగూర్ గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ సహకారంతో చేగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు.మల్లేష్ గౌడ్ వెంబడి మాజీ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బండోని గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా, గూడూరు గ్రామ సర్పంచ్ పదవికి పెండ్లి మడుగు రాజు గౌడ్, నామినేషన్





షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సహకారంతో నందిగామ మండల పరిధిలోని బండోని గూడ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా, కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పెండ్లి మడుగు రాజు గౌడ్, నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బండోని గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా గూడూరు సర్పంచ్ అభ్యర్థి పెండ్లిమడుగు రాజు గౌడ్ సర్పంచ్ గా పోటీ చేస్తుండడంతో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే బండోని గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జెట్ట కుమార్ కుర్మా , గూడూర్ సర్పంచ్ అభ్యర్థి పెండ్లిమడుగు రాజు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

# రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వేసిన నవపేట్ శమంత రవీందర్ గౌడ్.



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవపేట్ శమంత రవీందర్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం నామినేషన్ వేశారు. వారు మాట్లాడుతూ... రంగాపూర్ గ్రామానికి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు , ప్రజల సమస్యలు పరిష్కరించి ఓటర్ల మన్ననలు పొందిన నవపేట్ రవీందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందినారు. నేడు రంగాపూర్ గ్రామం మహిళలకు రిజర్వేషన్ కావడంతో వారి భార్యను బరిలో ఉంచి గెలుపు దిశగా పయనిస్తున్నట్లు తెలిపారు.

# పాల్మాకుల్‌లో సర్పంచ్ పదవికి వినూత్న రీతిలో నామినేషన్ వేసిన కోటేశ్వర్ గౌడ్

- మహాత్మా గాంధీ విగ్రహం ముందు నామినేషన్ ను ప్రదర్శించి అధికారులకు సమర్పించిన కోటేశ్వర్ గౌడ్
- నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్
- అమ్మవారి ఆలయంతో పాటు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోటేశ్వర్ గౌడ్







రాజేంద్రనగర్,నవంబర్ 29 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ సీనియర్ నేత కట్కూరి కోటేశ్వర్ గౌడ్ వినూత్న రీతిలో నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు నామినేషన్ దాఖలు చివరి తేదీని పురస్కరించుకొని నామినేషన్ పత్రాన్ని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్రదర్శించి ఆ తర్వాత అధికారులకు సమర్పించారు. జాతిపిత సాక్షిగా ప్రమాణం చేస్తున్న నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే పాల్మాకుల్ గ్రామాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని కోటేశ్వర్ గౌడ్ జాతిపిత విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల్ ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ శనివారం నాడు రెండో విడత నామినేషన్ ను దాఖలు చేశారు. అయితే ఆయన వినూత్న రీతిలో నామినేషన్ ను దాఖలు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. గ్రామం లోని అమ్మవారి ఆలయంతో పాటు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ నడిబొడ్డులో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన తన నామినేషన్ పత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే అమ్మవారి ఆలయంతో పాటు, ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ర్యాలీగా బయలుదేరిన కోటేశ్వర్ గౌడ్..... అధికారులకు తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. తనను పాల్మాకుల్ గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం రూపురేఖలు మార్చేస్తానని ఆయన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. ఒక్కసారి తనకు సర్పంచ్ గా ఓటు వేసి గెలిపించి అవకాశం కల్పించాలని కోటేశ్వర్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్మాకుల్ మాజీ సర్పంచ్ మద్దూరి సురేష్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నేతలు దశరథ్, కుమ్మరి సత్తయ్య, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ప్రభాకర్ యాదవ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి

- సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ములుగు మల్లేశం



గజ్వేల్ మండలం, నవంబర్ ,29(నగర నిజం) : సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దాచారం క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసిన ములుగు మల్లేశం వారితోపాటు 10 మంది వార్డు మెంబర్లు అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగాటం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు , మాజీ ఎంపీపీ అమరావతి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు టి బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు టి రామచంద్ర రెడ్డి, టి కృష్ణారెడ్డి, టి సంజీవరెడ్డి, వై వెంకటేశం, సిహెచ్ శ్రీకాంత్, సిహెచ్ స్వామి, ఎం వెంకటేశం, ఎం నాగార్జున, టి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాలిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ నామినేషన్



గజ్వేల్ మండలం, నవంబర్ ,29,(నగర నిజం): జాలిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాలిగామ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా చేయడానికి శక్తివంతం లేకున్నా కృషి చేస్తామని ముఖ్యంగా విద్యా, వైద్యం, ఉపాధి, మీద దృష్టి సారించి ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి, ఉపాధి మార్గాలను అన్వేషిస్తూ గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తామని మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ గౌడ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటేశ్వర్ గౌడ్‌కు పట్టం కట్టండి.... అభివృద్ధి చేసి చూపిస్తాం

- పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్
- పాల్మాకుల్ సర్పంచ్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరేందర్



రాజేంద్రనగర్,నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కట్నూరి కోటేశ్వర్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే పాల్మాకుల గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరెవరికో అవకాశం ఇచ్చారు ఒక్కసారి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సర్పంచ్ గా అవకాశం ఇచ్చి చూడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు కట్నూరి కోటేశ్వర్ గౌడ్ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సర్కిల్ వద్ద ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్.... రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కోటేశ్వర్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కోటేశ్వర్ గౌడ్ ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పాల్మాకుల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతామని నరేందర్ భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలు బలపర్చిన అభ్యర్థుల మోసపూరిత హామీలను నమ్మి మోసపోరాదని సూచించారు.అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ప్రజలు మద్దతు ఇస్తే ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని నరేందర్ అభిప్రాయపడ్డారు. నిరంతరం ప్రజల సేవ కోసం పరితపించే కాంగ్రెస్ యువ నేత శంషాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్నూరి కోటేశ్వర్ గౌడ్ కు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని నరేందర్ ప్రాధేయపడ్డారు.

# బయ్యారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మైసని కళ్యాణీ ప్రశాంత్ నామినేషన్



గజ్వేల్ మండలం, నవంబర్ ,29,(నగర నిజం): బయ్యారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మైసని కళ్యాణి ప్రశాంత్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా చేయడానికి శక్తివంతం లేకున్నా కృషి చేస్తామని ముఖ్యంగా విద్యా, వైద్యం, ఉపాధి, మీద దృష్టి సారించి ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి, ఉపాధి మార్గాలను అన్వేషిస్తూ గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తామని మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, డైరెక్టర్ బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, దయానంద రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నర్సారెడ్డి, అనిల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కిష్టయ్య, లింగం, భూమయ్య, కనకరాజు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# నర్ఖూడ సర్పంచ్ స్థానానికి ధూమ్ ధామ్‌గా నామినేషన్ వేసిన నానావల్ కుమార్ యాదవ్

- అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఊరేగింపు మధ్యన నామినేషన్ వేసిన కుమార్ యాదవ్
- కుమార్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్





రాజేంద్రనగర్,నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో ఆయన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ రాష్ట్ర నేతలు, కార్యకర్తల తో కలిసి కోలాహలంగా నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన తన నామినేషన్ పత్రాలను నర్ఖూడ గ్రామంలోని అమ్మవారి ఆలయంలో పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ దాఖలుకు బయలుదేరారు. నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నేతలు కార్యకర్తలు నర్ఖూడ సెంటర్ లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ తోపాటు స్థానిక మాజీ సర్పంచ్ సున్ని గంటి సిద్దులు, పార్టీ సీనియర్ నేతలు ఎల్గని నాగేష్ గౌడ్, కనకమామిడి కిట్టు (బీజేవైఎం శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు), బుక్క ప్రవీణ్ (మాజీ ఎంపీటీసీ), పాశం యాదగిరి అలియాస్ టిల్లు, పార్టీ నేతలు మెండే కుమార్, గోపాల్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు బయలుదేరారు. ఈద్ మేరకు కుటుంబ సభ్యులతోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆయన తన రెండో సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. నానావల్ కుమార్ యాదవ్ భారీ ర్యాలీ తో వెళ్లి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయడంతో భారతీయ జనతా పార్టీ నేతలు కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి

- దిలాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వెంకన్న గారి వెంకట్ రెడ్డి



గజ్వేల్ మండలం, నవంబర్ ,29(నగర నిజం) : దిలాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శేరిపల్లి క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసిన వెంకన్న గారి వెంకట్ రెడ్డి వారితోపాటు వార్డు మెంబర్లు అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో దిలాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు నాపై నమ్మకంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు, ఫ్రీ కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, వంటి పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందుబాటులోకి వచ్చి ప్రతి పథకం ద్వారా నిరుపేదలకు చేరుతున్నాయని అన్నారు. గ్రామం కొరకు సామాజిక సేవ చేయడంలో ఎంతో తృప్తినిస్తుందని అంతేకాకుండా యువతను అన్ని రకాల రంగాలలో ముందుకు నడిపిస్తానని, నా యొక్క జీవితం ప్రజలకు సేవ చేయడానికే అంకితం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఐ

# పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి అట్టహాసంగా నామినేషన్ వేసిన చెక్కల స్పందన

- మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తో పాటు సిట్టింగ్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ తో కలిసి నామినేషన్ వేసిన స్పందన
- భారీగా బాణాసంచా కాల్చి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేసిన చెక్కల స్పందన



రాజేంద్రనగర్,నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి కోసం గులాబీ పార్టీ నాయకురాలు చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సిట్టింగ్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ (భర్త) తోపాటు కుటుంబ సభ్యులు పార్టీ నేతలు, కార్యకర్తల తో కలిసి భారీ ఊరేగింపుగా బయలుదేరి శనివారం నాడు ఆమె రెండో సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. నామినేషన్ కోసం బయల్దేరేముందు పార్టీ నేతలు, అభిమానులు స్పందన ఇంటి ముందు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. స్పందన నామినేషన్ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, గులాబీ పార్టీ నేతలు మహేందర్ ముదిరాజ్, నారాయణ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీగిరిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పొట్ట శ్యామల రాజు నామినేషన్



గజ్వేల్ మండలం, నవంబర్ ,29,(నగర నిజం): శ్రీగిరి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పొట్ట శ్యామల రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీగిరి పల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా చేయడానికి శక్తివంతం లేకున్నా కృషి చేస్తామని ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి మీద దృష్టి సారించి ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి, ఉపాధి మార్గాలను అన్వేషిస్తూ గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తామని మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంటూరు కుమార్ పాల్గొన్నారు

# కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



గజ్వేల్ మండలం, నవంబర్,29,(నగర నిజం): శ్రీగిరి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ మానుక బాలమల్లు, మాజీ ఉపసర్పంచ్ కాసుల వెంకట నరసింహారెడ్డి , సీనియర్ నాయకులు కాసుల లడ్డు, కాసుల బాలకిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఇట్టి గ్రామపంచాయతీ శ్రీగిరిపల్లి సంబంధించినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొట్ట శ్యామల విజయాన్ని చేకూర్చడానికి తమ వంతు అహర్నిశలు కృషి చేస్తామని ఈరోజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని దుర్గమ్మ గుడిలో పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మిరెడ్డి పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం ఎల్బీనగర్‌లో బీజేపీ నిరసన





ఎల్బీనగర్, నవంబర్ 29 (నగర నిజం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఆరోపిస్తూ, ఎల్బీనగర్ లో బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. 2023 శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విడుదల చేసి, బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో విస్తృత రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పి, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం కేవలం 14 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇవ్వడం కాంగ్రెస్ ద్రోహానికి నిదర్శనమని సామ రంగారెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ధర్నాకు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ సంఘీభావం వ్యక్తం చేశారు. బీసీల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి, సీనియర్ నాయకురాలు నూకల పద్మా రెడ్డి, జక్క గీతారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మ రఘురాం నేత, బొంగు రఘు గౌడ్, దూస్స యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ములుగులో రూ.3.20 లక్షల నగదు పట్టివేత



ములుగు మండలం, నవంబర్, 29,(నగర నిజం): వంటిమామిడి రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో వాహన తనిఖీల్లో రూ 3. 20 లక్షల నగదు పట్టుకున్నారు. ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని వాహన తనిఖీలు చేపట్టారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీ చేపట్టగా ఓ ప్రయాణికుడి వద్ద రూ. 3,20 లక్షల నగదు లభించినట్టు తెలిపారు. ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారులు ఏపీఎం యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగోల్ లో అఖిల భారత యాదవ మహా సభ ఆధ్వర్యంలో నల్లాల నవీన్ యాదవ్ కు ఆత్మీయ సన్మానం





ఎల్బీ నగర్, నవంబర్ 29 (నగర నిజం): నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి శాసనసభ్యుడిగా ఎన్నికైన నల్లాల నవీన్ యాదవ్ ను ఈ సన్మాన సభలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం. అనిల్ కుమార్ యాదవ్, ఎంపీ హాజరై సభకు విశేషాకర్షణగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యాదవ సంఘ నాయకులు, సోదరులు, అభిమానులు భారీగా హాజరై నవీన్ యాదవ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నవీన్ యాదవ్ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ."ఇంత అభిమానాన్ని చూపించి నన్ను గెలిపించిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజల అభిమానం, ఆశీర్వాదం నా విజయానికి ప్రధాన కారణం" అని అన్నారు. కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ తగ్గింపుపై కాలనీవాసులకు అవగాహన కల్పించిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి






ఎల్బీనగర్, నవంబర్ 29, (నగర నిజం) చైతన్యపురి డివిజన్‌లోని సాయి నగర్, సత్యనారాయణపురం కాలనీల సీనియర్ సిటిజెన్స్ సభ్యులతో శనివారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు. టిమ్స్ హాస్పిటల్ నిర్మాణంలో జరిగిన మార్పులపై ప్రజలకు వివరాలు అందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో, గౌరవ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ని ఒప్పించి ఫ్రూట్ మార్కెట్ స్థలంలో భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 24 అంతస్తుల టిమ్స్ హాస్పిటల్, పోలీస్ స్టేషన్, పార్క్, సబ్ స్టేషన్, వాటర్ రిసర్వాయర్ వంటి కీలక సదుపాయాలను శాంక్షన్ చేయించామని చంద్రశేఖర్ రెడ్డి గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 24 అంతస్తుల నుంచి 13 అంతస్తులకు కుదించడం మాత్రమే కాకుండా పోలీస్ స్టేషన్, రిసర్వాయర్, సబ్ స్టేషన్ వంటి ముఖ్యమైన సదుపాయాలను పూర్తిగా రద్దు చేస్తూ జీవో జారీ చేయడం దురదృష్టకరమని నేతలు అన్నారు. ఈ నిర్ణయం చుట్టుపక్కల కాలనీల ప్రజలకు, రాబోయే తరాలకు ఉపయోగం లేకుండా చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ మార్పుల వల్ల కలిగే నష్టాలను కాలనీవాసులకు వివరించిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజల కోసం ఈ అంశంపై తమ పోరాటాన్ని కొనసాగించే విషయాన్ని తెలిపారు.ం

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించిన వలల్లా నవీన్ యాదవ్‌కు నాగోల్‌లో అఖిల భారత యాదవ మహాసభ ఆత్మీయ సన్మానం



ఎల్బీనగర్, నవంబర్ 29, (నగర నిజం) నాగోల్ డివిజన్ శుభం కన్వెన్షన్ హాల్లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అఖండ విజయాన్ని సాధించి ప్రజల మనసులను గెలుచుకున్న యాదవుల ముద్దుబిడ్డ వలల్లా నవీన్ యాదవ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ అండ్ డెవలప్మెంట్ యాదవ్స్ ఆర్గనైజేషన్ (ఉద్య) ఫౌండర్ ప్రెసిడెంట్ మేక లలిత యాదవ్, ఉద్య హైదరాబాద్ అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్ నవీన్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నవీన్ యాదవ్ ప్రజాసేవలో మరింత ఎత్తులకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యాదవ సమాజానికి చెందిన పలువురు నాయకులు, మహిళా ప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

# మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి సహకారం కోరిన నూతన అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్





ఎల్బీనగర్, నవంబర్ 29, (నగర నిజం) చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్, పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మరియు బి.యన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని ఆమెను కోరారు. కాలనీ సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమానికి అడ్డగుట్ట నుంచి భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు





ం

అడ్డగుట్ట, 29 నవంబర్, (నగర నిజం) :తెలంగాణ భవన్లో జరగనున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ పిలుపు మేరకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అడ్డగుట్ట నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి తెలంగాణ భవన్లో దీక్షలో పాల్గొనడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం సాకారం కావడంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన 2009 దీక్ష ప్రధాన పాత్ర వహించిందని కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి చెప్పారు. ఆ దీక్ష ప్రభావంతో అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కదలిక మొదలై తెలంగాణ సాధనకు మార్గం సుగమమైందని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పద్మారావు గౌడ్, రామేశ్వర్ గౌడ్, లింగని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, లింగని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సాథియా గౌడ్, అమర్ బన్సోడే, వెళ్లిపోయిన శ్రీనివాస్, ఎం.ఏ. హాశం, శేఖర్, తాంద్ర రమేష్, తల్వార్ మహిందర్, దుబాషి దేవా, దోమటి వెంకటేష్, దోమటి వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, బాల్రాజ్, చిన్నా, మహేంద్ర, రామప్ప, ఇంతియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

హెడింగు

# "మేక్ దెమ్ షైన్" ప్రచారం: గ్రామీణ పిల్లల సాధికారత రైతు సముదాయాల బలోపేతం కోసం



ముంబై, 25 నవంబర్, (నగర నిజం) : జీవవిజ్ఞాన రంగాలలో విశ్వవ్యాప్త గౌరవం పొందిన బేయర్ సంస్థ తన సామాజిక కార్యక్రమం "నాటివో – మేక్ దెమ్ షైన్"ను ప్రారంభించినట్టు ప్రకటించింది. గ్రామీణ రైతు కుటుంబాలకు చెందిన పిల్లలకు అభ్యాస అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో రూపొందిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామీణ బిడ్డ తన సామర్థ్యాన్ని బయటపెట్టుకునే స్థితిని కల్పించనున్నారు. అనుభవాత్మకంగా నేర్పే విధానంతో యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాల పెరుగుదలవైపు దారి చూపించనున్నారు.గత పదిహేనేళ్లుగా బేయర్ శిలీంధ్రనాశిని ఉత్పత్తి 'నాటివో' రైతు పంటలకు రక్షణ కల్పించడం ద్వారా మంచి విశ్వాసాన్ని పొందింది. వేలాది పొలాల్లో ధాన్యం వెలిగించే పాత్ర పోషించిన ఈ ఉత్పత్తి ద్వారా రైతులలో నమ్మకం పెరిగింది. అదే నమ్మకాన్ని ఇప్పుడు పిల్లల భవిష్యత్ వైపు మళ్లిస్తూ ప్రతి నాటివో సంచిపై అమ్మకాలలో భాగం గ్రామీణ పిల్లల విద్య అభివృద్ధికి వినియోగించనున్నారు.డిజిటల్ పరిణామం వ్యవసాయ రంగాన్ని వేగంగా మార్చుతున్న కాలంలో గ్రామీణ యువత ప్రతిభ ఉన్నప్పటికీ నేర్చుకునే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. ఈ లోటును పూడ్చేందుకు రూపొందిన "మేక్ దెమ్ షైన్" కార్యక్రమం సృజనాత్మక ఆలోచన, నాయకత్వ దృష్టి, విమర్శనాత్మక విశ్లేషణ పెరుగుదలకు తోడ్పడనుంది. పెద్ద కలలు కనగల యువతని తయారు చేయాలన్న దృక్పథంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమాన్ని ప్రోటోవిలేజ్‌లో ఇంటిగ్రేటర్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమలు చేయనున్నారు. గ్రామీణ స్వావలంబన కోసం పని చేస్తున్న ఈ సంస్థతో కలసి రెండు వారాల శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. తొలి దశలో వందమంది గ్రామీణ పిల్లలకు శిక్షణ ఇవ్వనున్నారు. భావోద్వేగ సమతుల్యత, స్వీయ అవగాహన పెంచేందుకు యోగా, అనుభవ ఆధారిత అభ్యాసాలు, వ్యవసాయం జీవావరణ శాస్త్రం వ్యవస్థాపకత వంటి వ్యవహారాలపై స్టెమ్ విద్య అందించనున్నారు. తరువాత స్కేట్బోర్డింగ్ క్రీడ ద్వారా నాయకత్వం, ఆత్మవిశ్వాసం అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.పాఠ్య ప్రతిభ దాటి వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి పెట్టిన ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేయనున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోటోవిలేజ్ వార్షిక ప్రదర్శనలో సత్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన స్థిరపాటు కలిగిన నాటివో వరి రైతులతో విశ్వాస బంధం ఏర్పరుచుకుంది. "మేక్ దెమ్ షైన్"తో రైతులు తమ సమాజ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని పొందారు. ప్రతి సంచి కొనుగోలు గ్రామీణ పిల్లలో అభ్యాస ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది.